
మహీధర
గేయకథలు
డాక్టర్ మహీధర నళినీమోహన్

# మహీధర
# గేయకథలు

రచన

**డాక్టర్ మహీధర నళినీమోహన్**

బొమ్మలు

**అడవి రాముడు * శివరాంప్రసాద్ * చంద్రకాంత్**

ప్రచురణ

**కావ్య పబ్లిషింగ్ హౌస్**

12-13-830/13/బి,
ఫ్లాట్ నెం.103,
ఎస్.ఎస్.ఆర్. అపార్ట్‌మెంట్స్,
గోకుల్‌నగర్, తార్నాక,
సికింద్రాబాద్ - 500 017.
ఫోన్ : 9989599135
email : kavyaph11@gmail.com

**ISBN: 978-81-924570-7-9**

ముద్రణ : డిసెంబర్, 2012

ముద్రణ
చరిత ఇంప్రెషన్స్
హైదరాబాద్ - 500 020.

***వెల రూ. 80/-***

# అంకితం

ఆంధ్ర సాహిత్యాంబరంలో
వేగుచుక్కై ప్రకాశించిన
శ్రీ మహీధర జగన్మోహన
చిన్న నాన్నకు భక్తితోనిది



## విషయ సూచిక


కోతి తపస్సు .................... 5
జబర్దస్తీ .......................... 7
స్వేచ్ఛ విలువ .................. 9
ప్రాణంమీద తీపి ............ 13
సంతృప్తికి కారణం .......... 15
భయంలేని బ్రతుకు .......... 17
చెరపకురా చెడేవు ............ 19
బొగడ చెట్టుకింద పంది ..... 21
పై పై మెరుగులు ............ 23
సిగ్గుమాలినతనం ............ 25
ఎవరు దొంగ? .............. 27
స్వార్థానికి శిక్ష ............... 29
గాడిద గాడిదే................ 31
కోతిబుద్ధి ...................... 33
బ్రహ్మదేవుడు బెల్లంముక్క........ 35
ఉడుత ఉద్యోగం ............ 37
ఉచిత సలహా ................ 39
పొట్టకోసం .................... 41
పగ ........................... 43
కుక్కతీర్పు ..................... 45
సంధి ......................... 49
మిత్రవిత్తనం ................. 50
కులవృత్తి ..................... 52
ఎలుగు చూపిన వెలుగు ..... 54
వైరాగ్యం ..................... 56
గర్విష్టి పిల్లి................... 59
మూర్ఖత్వం .................... 61

# నా మాట

అప్పుడూ అప్పుడూ పిల్లల కోసం తెలుగు పత్రికలలో నేను వ్రాస్తూ వచ్చిన గేయకథలలో కొన్నింటిని తీసి, ఈ సంపుటంలో చేర్చాను. ఈసఫ్ కథలనుంచి కొన్నీ, టాల్‌స్టాయ్, సుత్యేయేవ్, చిలకమర్తిల కథల నుంచి కొన్ని, పంచతంత్రం నుంచి కొన్ని, నేను విన్నవి కొన్ని, స్వయంగా కల్పించినవి కొన్ని ఇందులో ఇతివృత్తాలు.

"హరేరామ హరేకృష్ణ" అంటూ భజనలు చేస్తూ, రుద్రాక్షమాలలు, కాషాయ వస్త్రాలూ ధరించి, హిందూమత సారం అంతా ఒంటబట్టించుకుంటున్నామనీ, యోగీశ్వరులం అయిపోతున్నామనీ అనుకునే విదేశస్థులు కొందరు ఇటీవల బయలుదేరేరు. భజన చేయడం, భంగు తాగడం వంటి పనులు సులభమేకానీ, అతిముఖ్యమైన ఇంద్రియ నిగ్రహాన్ని సాధించడం సుఖసుఖాల జరిగే పని కాదు. అసలు అది అవసరమని కూడా వారికి తెలియదు. ఈ విషయం "కోతి తపస్సు" అనే కథలో కనిపిస్తుంది.

కొన్ని దేశాలు సాధించిన వైజ్ఞానికాభివృద్ధిని చూచి "రీసెర్చి చెయ్యండి. లేకపోతే చంపేస్తామని బెదిరించి ఉంటుంది ఆ ప్రభుత్వం. ఆ భయంతో సైంటిస్టులు పని చేసేస్తూ ఉండి ఉంటారు" అని తృప్తి పడే జనం కొందరున్నారు. తుపాకీ బారుచేసి, మనిషి చేత గొడ్డులాగ పని చేయించడం సాధ్యమైతే కావచ్చునేమో కాని, కవిత్వం అల్లించడం, సంగీత రచన చేయించడం, శాస్త్ర పరిశోధన చేయించడంవంటివి మాత్రం సాధ్యం కాదు. ఈ పనులకీ "నిరుపహతి స్థలాదులు" (భయానికి తావులేని ప్రశాంత వాతావరణం) అవసరం. ఈ విషయం "జబర్దస్తీ" అనే కథలో కనిపిస్తుంది.

కొందరు ఛాందసులున్నారు. వారు అనుక్షణమూ ఆధునిక విజ్ఞాన శాస్త్రాన్ని వైజ్ఞానికుల్నీ ఆక్షేపిస్తూ ఉంటారు. మళ్ళీ ఆ వైజ్ఞానికులు కనిపెట్టిన ఆధునిక ఉపకరణాల సౌలభ్యం మాత్రం వాళ్లకు కావాలి. ఈ విచిత్ర మనస్తత్వం "బొగడచెట్టు కింద పంది" అనే కథలో కనిపిస్తుంది.

అన్నీ వదులుకుని సన్యాసిలా జీవిస్తున్న వాడికి కూడా ఏదో ఒక అల్ప విషయం మమకారహేతువు అవుతుంది. దానికోసం నానా హైరానా పడతాడు. ఆ మమకారపు పొర తొలిగిపోయిన మరుక్షణంలో అతడు నిజమైన సన్యాసి అవుతాడు. ఈ సంగతి "వైరాగ్యం" అనే కథలో కనిపిస్తుంది.

ఆత్మహత్యకు ప్రయత్నించడం వట్టి పిరికితనం. ఏదో రకం ఇబ్బందులు ప్రతీ వారికీ ఉంటూనే ఉంటాయి. వాటికి విరుగుడు ఆలోచించాలే కాని చచ్చిపోవడం కాదు చేయవలసిన పని. సృష్టిలో ఒక్క మానవుడు తప్ప మరే జీవి ఆత్మహత్యా ప్రయత్నం చెయ్యదు. మనం కల్పించుకున్న కట్టుబాట్లలోనే ఎక్కడో ఈ లోపం ఉంది. ఈ విషయాన్ని "ప్రాణం మీద తీపి" అనే కథలో చూస్తాం.

ఈ విధంగా ప్రతీ కథలోనూ ఏదో ఒక నీతి గాని, చమత్కారం గాని అంతర్లీనమై ఉంటుంది.

ఇందులో ఉపయోగించినవన్నీ మాత్రా ఛందస్సులు. పాదానికి 12 గాని, 14 గాని, 16 గాని, 18 గాని, 20 గాని, 22 గాని మాత్రలు కలవి. ఈ ఛందస్సులకు ఇంతవరకూ పేర్లు ఏమీ లేవు. వీటికి లయ ముఖ్యం. యతులు, ప్రాసలు, అంత్యానుప్రాసలు వగైరా అందచందాలు కావాలంటే చేర్చుకోవచ్చు.

– మహీధర నళినీమోహన్



# కోతి తపస్సు

మనుషులెవ్వరు లేనిచోటను
వనములోనొక పర్ణశాలను
మునివరేణ్యుడు ముక్కుమూసుక
మూడు పొద్దుల జపము చేయును.

అడవిలో తిరుగాడు మర్కట
మతని వాలకమెల్ల చూచెను.
వాగులో స్నానమ్ము చేయుట
పచ్చికూరల నారగించుట
కనులు మూసుక కదలకుండుట
మఠము వేసుక మాలతిప్పుట
ఇంతమాత్రపు పనులు తానును
ఇట్టె చేయుదునని తలంచెను.

జపతపమ్ములు తాను సైతము
సలుపు కోరిక పెచ్చుపెరుగగ
వానరమ్మొకనాడు మౌనికి
వంగి దండముపెట్టి యిట్లనె
"ఓ ఋషీశ్వర! నాకు నేర్పరె
మీరు చేసే జపతపమ్ములు"

దానికాతడు నవ్వి యిట్లనె
"తపముచేయుట చాలకష్టము
ఇంద్రియమ్ముల నిగ్రహించుట
ఎంతవారికి కష్టసాధ్యము

స్వేచ్ఛగా విహరించు నీకీ
బెడదలన్నీ ఏల చెప్పుము"

ఎంత చెప్పిన వినక మర్కట
"మెంత కష్టమునైన నోర్చెద
తపము చేసే పద్ధతంతయు
తెలుపుడ"ని బతిమాల సాగెను.

మౌనివర్యుడు సరే లెమ్మని
మర్కటము గొనిపోయె శాలకు
గోడకడ పద్మాసనంబున
కూరుచుండగ జేసె కోతిని.
అందుబాటున మేలుజాతిది
అరటిపండొకటుంచి యిట్లనె

"ఆ ఫలమ్మును తినెడి కోరిక
నణచుకొనుటే తపము సుమ్మీ
ఇంతవరక భ్యాసమైతే
ఎంతయో సాధించినట్లే!"

"ఏమిటోయనుకొంటి తపమన
నింతియేనా?" అన్నదాకపి.

ఊపిరిని బిగపట్టి తాపసి
యోగనిద్రను మునిగిపోయెను.
కోతిసైతము కనులు మూసుక
కొంతవడి కూర్చుండగలిగెను.





కాని ముగ్గిన పండు వాసన
దాని ముక్కుల గుప్పుమనగా
కండ్లు తెరచును, పండు జూచును
కండ్లు మూయును తప్పు తప్పని.

"పండు తినుటకు ఆంక్షగానీ
పట్టివాసన చూడతప్పా?"
అని తలంచుచు జరుగసాగెను
అల్లనల్లన పండుచెంతకు.

"వట్టినే నాచేత పండును
పట్టుకుంటే దోషమేమిటి?"

అని తలంచుచు కోతిమెల్లన
అరటి పండును చేతబట్టెను.
పండు వంకకు చూచునొక పరి
పరమ యోగిని చూచునొక పరి

"నేటినుండియె తపము మొదలిడి
తీరవలెనని శాస్త్రమెక్కడ?
ఇంతలోనే మించిపోయెడి
దేమి రేపటి నుండి చేతును"
అని తలంచుచు కోతి గుటుకున
అరటి పండును మింగి చనియెను.



# జబర్దస్తీ

మత్తకోకిల బహుపరాకులు
చిత్తగించుచు నున్నవేళను
వెనుకపాటుగ వచ్చి దానిని
పిల్లి యొక్కటి పట్టివేసెను.

కాళ్ళమధ్యని తొక్కిపట్టెను.
గోళ్ళు రెక్కల నడుమ గుచ్చెను.
ఊపిరాడక గింజుకొనియెడు
కోకిలమ్మను దువ్వి నిమురుచు
ప్రేమచిలుకుచు తియ్యతియ్యగ
పిల్లి యీగతి పలుకసాగెను.

"ఓసి నా బంగారు తల్లీ!
ఓసి నా వరహాల మొలకా!
నీకు చక్కని గొంతు కలదని
లోకులెల్లరు మెచ్చుకొందురు.
చెప్పుదురు నీగాన సుధచే
చెవుల తుప్పులు దుల్లుననుచును.
కవులు నీపై బండ్ల కొలదిగ
కావ్యముల రచియించిరందురు.
నాకు సైతము నీదుగానము
నాలకించగ మనసు పుట్టెను.
ఎందుకీగతి బెదిరిపోదువు?
ఎందుకిట్లా వణకి పోదువు?
భయము గట్టునపెట్టి చక్కని
పాటపాడవె కోకిలమ్మా!"

కాని కోకిల గొంతు విప్పదు
కమ్మకమ్మని పాట పాడదు.



పిల్లి పంజానెత్తి పొడుచుచు
వేగిరించెను కోకిలమ్మను.

"పాట పూర్తిగ రాకపోతే
పాదమొక్కటి పాడుచాలును".
గోళ్ళు గుచ్చుక సలుపుచుండగ
కీచుకీచని అరచె కోకిల.
వెలపరింపగుపింప మొగమున
వెక్కిరింపుగ పిల్లి యిట్లనె.

"ఇంతమాత్రపు పాటకేనా
ఎల్లవారలు మెచ్చుకొందురు?
పిల్లి కూనల కూతకన్నను
పెద్ద పొడిచినదేమి యున్నది?

నింద నీపైవేయ నేటికి
నిన్ను మెచ్చినవాళ్ళ ననవలె.
గాన శాస్త్రపు ముక్కు మొగములు
కానజాలని వెర్రివారల
నింతకాలము మోసగించితి
వింకనీ పప్పుడక దిక్కడ.

గొంతు చక్కనిదన్న మాటకు
కొత్త యర్థము తోచుచున్నది.
ఇప్పుడే నీ గొంతులో రుచి
ఎంతపాటిదొ తేల్చివేసెద"

పిల్లి పండ్లిగిలించి కోయిల
పీక హుమ్మని కొరికి వేసెను.
దాని గొంతుక దొడ్డదేయని
తానుసైతము మెచ్చుకొనియెను.

* * *

కళారాధన, శాస్త్ర శోధన
కత్తిమొనపై మోసులెత్తునె?

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1483**

* * *